★ "ఈ రోజు గడిస్తే" ★

• శ్రీమతి ఆచంట శారదాదేవి •

"రైలు అందిందా?" అని, ఆదుర్దాగా అడిగాడు తండ్రి అప్పుడే గుమ్మంలో అడుగు పెడుతూన్న కొడుకును చూసి.

'ఆఁ' అంటూ నీరసంగా ముభావంగా జవాబు చెప్పాడు కృష్ణారావు. మేడమెట్ల దగ్గర చెప్పులు విడిచివచ్చి హాల్లో కూర్చున్నాడు. గుండె పగిలిపోతున్నట్లనిపించింది. రెండు చేతులతో తలగట్టిగా పట్టుకున్నాడు. కాని ఏమీ మాట్లాడలేదు. చేతుల్లో కాగితాలు సరిచూసుకుంటూ తండ్రి లేచి మేడమీదకు వెళ్ళాడు. హాల్లో గడియారం ఎనిమిది కొట్టింది.

కృష్ణారావు అప్పుడే భార్య కుముదాన్ని రైలెక్కించి వచ్చాడు. కుముదం పురిటికి పుట్టింటికి వెళ్తోంది. అంటే ఇంకా ఆరు నెలలదాకా తిరిగి రాదన్నమాట. ఈ ఆరు నెలల్లో తనకి సెలవు దొరికి, తను కుముదాన్ని చూడటానికి వెళ్ళగల్గుతాడన్న ఆశ అతనికేమీ లేదు. ఒక్కరోజు సెలవడిగినా సరే, అతని మేనేజరు ముఖం అదోలా పెట్టుకుంటాడు. అందుచేత అసలతనికి సెలవడగాలనే అనిపించదు.

పెండ్లయిన ఈ ఆరేళ్ళలోనూ ఇన్నాళ్లు కుముదాన్ని విడిచిపెట్టవలసిన అవసరమెప్పుడూ కలుగలేదు. పుట్టింటికెప్పుడైనా ఒక్కర్తె వెళ్ళినా, వెళ్ళిన అయిదారు రోజులకే మళ్ళీ తిరిగొస్తుండేది. ఈసారి ఎందుకో అతనికి చెప్పలేని బెంగపట్టుకున్నది. కుముదం ఒక్కతె వెళ్ళిపోగానే ఇల్లంతా బావురుమంటున్నది, హాల్లో కూర్చున్న అతనికి లోపలనుంచి కుముదం గొంతు సన్నగా వినబడుతున్నట్లేవున్నది.

ఏమీ తోచక, బల్లమీద పేపరు తీసుకుని చూడడం మొదలెట్టాడు. ఒట్టినే హాస్యాస్పదంగా పత్రిక ముఖానికడ్డం పెట్టుకోడం. చూపులు వార్తలమీదేవున్నా ఆలోచనలు మాత్రం ఎక్కడెక్కడికో పోతుంటాయి.

హృదయంలో నిండుకొన్న ఈ శూన్యత వేయి సూదులు గుచ్చుకొంటున్నట్లున్న ఈబాధ ఇది మరచిపోవడంయెలా? ఈ రోజు గడిస్తే ఈ బాధ అలవాటు కావచ్చు. అమితమైన ఆవేదన కలిగినప్పుడల్లా అతను అట్లాగే అనుకుంటూ వుంటాడు. ఈ ఒక్కరోజు గడిస్తే! ఈ ఒక్కరోజు ఈ బాధ ఓర్చుకోగలిగితే, రేపు ఈ బాధ ఇంతతీవ్రంగా వుండదు.

ఎంతతీవ్రమైన బాధకైనా మనిషి క్రమంగా అలవాటు పడిపోతాడు. ఓర్చుకోగల్గుతాడు. లేకపోతే అసలుజీవించనేలేడేమో. అదే అతని నమ్మకమూ, అనుభవమూ కాని, ఈ ఒక్కరోజు మాత్రం.

అతనికి ఏమిటేమిటో జ్ఞాపకం రాసాగినవి. ఎప్పుడో ఎవడో గోసాయి, వద్దంటుంటే, బలవంతంగా, చేయిచూసి చెప్పాడు.

"నీ భార్యకి తొలికాన్పు గండం, జాగ్రత్తగా వుండాలి తాయెత్తు కట్టించుకుంటావా?"—అని

అప్పుడు తను వినిపించుకోలేదు, కాని, ఆమాటలే ఇప్పుడు జ్ఞాపకం వచ్చి, గుండె అదురుతోంది తనకి. జాతకాల్లో నమ్మకం వుందనికాదు, అయినా అయినా.

కుముదం వెళ్ళేప్పుడు సంతోషంగా వెళ్ళివుంటే తనకింత బాధగా వుండేదికాదు, ఇంత బెంగ పడేవాడుకాదు. ఆఖరికి కుముదం తనమీద కోపం గట్టిగా ప్రకటించి ధికా కుపడినా, తనకింత బాధవుండేదికాదు. అందరు ఆడవాళ్ళలాగా గట్టిగా నోరుచేసుకొని కంటతడి పెట్టుకొని వుంటే, అందరిలాగే ఏ కొత్తచీరో, రవికో, కొని ఆ మరుగున ఆమెను సముదాయింపగలిగుండేవాడు. కాని, కుముదానిదా పద్ధతికానేకాదు. పల్లెత్తు మాట అనకుండా, కళ్ళతోనే మనిషిని ఆరువేలమైళ్ళదూరంలో వుంచడం ఆమెకే చేతనవునేమో.

నిన్నమాత్రం ముక్తసరిగా మూడేమాటలు మాట్లాడినది ఆఫీసులో అంతా కలిసి సినిమాకి వెళ్లాలనుకున్నారు, వెళ్లారు, తనూ వెళ్ళాడు తను రానన్నా, వాళ్ళు వినిపించుకోలేదు వెళ్ళక తప్పలేదు

రాత్రి పదిగంటలకి ఇంటికి వచ్చేసరికి తను అనుకున్నట్లుగానే కుముదం ఒక్కతె, తనకోసం కనిపెట్టుకు కూర్చుంది ఇంట్లో చెప్పకుండా వెళ్ళడం తనకెప్పుడూ అలవాటు లేదు కంగారు పడతారేమోనని అనుకుంటూనే వున్నాడు వెళ్ళగానే కుముదం కంగారుగా "ఎక్కడికి వెళ్ళారు? ఎందుకింత ఆలస్యం" అని గబ గబ ప్రశ్నలు వేస్తుందను కున్నాడు కాని కుముదం ఏమీ తొణకలేదు

"వడ్డించనా?-ఏమైనా ఆలస్యం ఉందా?" అని మాత్రం అన్నది

"అబ్బే— ఏం లేదు వస్తున్నాను ఆకలిలేదు గాని !" అని తాత్సారంగా అంటూ లోపలికి వెళ్ళాడు

భోంచేసేప్పుడు కూడా ఆమె ఏమీ మాట్లాడలేదు ఊరికే కావలసినవి వడ్డిస్తూ ఊరుకుంది ఆ మౌనంలోనే అతనికి అర్ధమౌతూంది తుపాను రేగిందని ఉండబట్ట లేక తనే మొదలెట్టాడు ఉపోద్ఘాతం

"ఆఫీసులో అంతా సినిమాకి వెళ్లుతుంటే నేనూ వెళ్ళాను బలవంతం చేశారు మొన్న ఒకతనికి ఏదో ప్రైజొచ్చిందిలే అతను అందరినీ తీసుకువెళ్ళాడు" అన్నాడు

కుముదం జవాబు చెప్పలేదు, కావలసినదేమో వడ్డించి మాట్లాడకుండా లోపలికి వెళ్ళింది అయిదు నిమిషాల తరువాత ఓ చిన్న ప్రశ్న వేసింది

"పద్మజ కూడా వచ్చిందా?"

"ఆఁ" అని ముభావంగా అన్నాడు ఈసారి అతనికి కోపం వచ్చింది, ఏమిటా ప్రశ్న ! పద్మజ తన ఆఫీసులో పనిచేయటం తన తప్పా? అందరూ వెడుతోంటె ఆమెను మాత్రం రావద్దని తానెలా చెప్పుతాడు? కోపంతో రెండు ముద్దలు గబగబ మింగేశాడు ఏం మాట్లాడలేదు లేవబోతోంటే ఆమె అన్నది

"మా నాన్న వచ్చారు రేపు ప్రొద్దున్నే వెళ్ళుతున్నాము మీకు తెలుసునుగా?"

అతని గుండె గతుక్కుమన్నది ఆమె మాట్లాడిన మూడు మాటల్లోని ధ్వని అతని కర్ధమైంది "నేను రేపు వెళ్ళిపోతున్నాను మళ్లీ ఇప్పట్లో రానుగదా ! ఈ ఒక్క రోజు ఎందుకు ఆలస్యంగా రావాలి? నాకు ఇష్టం లేదని తెలిసి పద్మజతో ఎందుకువెళ్ళాలి?" అని ఆమె మౌనం ప్రశ్నిస్తున్నది

దీనికి తను సంజాయిషీ చెప్పుకోగలడు తను కావాలని వెళ్ళలేదుగదా ! కాని, ఆమె జవాబు చెప్పే అవకాశం ఎప్పుడూ ఇయ్యదు ఎప్పుడూ అంతే !

"తమలపాకులు వేసుకుంటారా?"

"అక్కర్లేదు"

—అంతే ఆ రాత్రి అంతటితో ముగిసింది

తెల్లవారి పెట్టిసర్దుకుంటూ ప్రయాణ సన్నాహంలో వుండిపోయింది ఆమె ఆరేళ్ళబట్టి ఎరిగున్న మనిషి తననింతమాత్రం అర్ధంచేసుకోలేకపోయిందన్న బాధతో అతనుండిపోయాడు. వెళ్ళేటప్పుడుకూడా, ఆమె అతనిని పలకరించలేదు మామగారు మాత్రం, బండీ అదీ సిద్ధం చేయించి, తనతో చెప్పాడు

"వెళ్ళివస్తాం నాయనా ! సెలవు దొరికితే ఓసారి రావాలి !" అని

కృష్ణారావుకి ఏమీ తోచలేదు అప్పుడే అతని హృదయంలో ఏదో శూన్యత ఆవరించుకున్నది "ఉండండి ! నేనూ వస్తాను స్టేషనుదాకా !" అన్నాడు, తొందరగా ఒక్క అంగలో వంకెన చొక్కా తీసుకొని, తనూ బండి యెక్కాడు

స్టేషనులోనైనా కుముదం మౌనం వదలి చిరునవ్వుతో వీడ్కొంటుందేమో ననుకున్నాడు ఆమె పలకకపోయినా తనే పలకరించి సంతోషంగా ఆమెను సాగనంపాలనుకున్నాడు కాని అల్లా ఏమీ జరగలేదు స్టేషనులో అడుగు పెడుతూనే పక్షికాశరావు ఎదురైనాడు

"ఏమోయి ! ఇల్లా వచ్చావు? ఓహో ! మీ ఆవిడ పుట్టింటికెడుతోందేమిటి? ఆయన మీ మామగారా?" అని అందుకున్నాడు ఇక ఆ తరువాత రైలు కదిలే వరకు తనని వదలనే లేదు

"నెహ్రూ వస్తాడుటగా— ఎల్లుండి' "

"ఊ! వస్తాడు కాబోలు". ఇప్పుడాసంగతి ఎవరికి పట్టింది కాని, ప్రకాశరావు మాత్రం విడిచిపెట్టలేదు అదే ధోరణిలో రాజకీయాలు మాట్లాడుతూ, తన అభిప్రాయాలు చెబుతూ గడిపేశాడు ఆఖరికి రైలు కదలబోతుండగా తనే తప్పించుకుని ఎల్లాగో కుముదం పెట్టి దగ్గరికి చేరుకున్నాడు. అంతకు ముందే కొన్న మల్లిదండ ఒకటి ఆమె చేతికిచ్చాడు ఆమె పువ్వులు అందుకొని బల్లమీద పెట్టేసింది వాటికేసి చూడలేదు రైలు కదిలిపోయింది.

అంతే! ఆదే బాధ, ఆమె తనమీద నిష్ఠూరం మోపి, మౌనంగా వెళ్ళిపోబట్టి తనకి హృదయంలో ఏదో శూలం గ్రుచ్చుకొన్నట్లు ఇంతబాధ! మామూలుగా నవ్వుతూ, కబుర్లు చెప్పుతూ వీడ్కొని వుంటే ఇంత బెంగ వుండేది కాదు కాని ఏంజేస్తాడు' ఆమె స్వభావమే అంత ఈ కాస్సేపూ గడిచిపోతే ఇంక ఇంత బాధ వుండదు, రేపు ఆమె మనస్సు మారవచ్చు ఆమె ఉత్తరం వ్రాయవచ్చును కాని ఇవ్వాళ, ఈ కాస్సేపు, ఈ బాధ ఓర్చుకొనడం ఎట్లా?

ఆశ్చర్యం! ఆరేళ్ళక్రిందట ఇట్లాగే అసలు మళ్ళీ కలుసుకుంటామన్న ఆశకూడా లేకుండా, విడిపోతున్నప్పుడుకూడా, ఆమె ఇదేవిధంగా ముక్తసరి మాటలతో మౌనంగా అతన్ని పంపించివేసింది

"మీ నాన్న కట్నంలేని పెళ్ళికి ఒప్పుకోరుగా?"అన్నది అంతే!

ఆ ఎత్తిపొడుపుతో మళ్ళీ పల్లెత్తుమాట అనకుండా సాగిపోయింది. నిజమే! అప్పట్లో తండ్రికి ఎదురు తిరగగలుగుతాననే ధైర్యం అతనికి సుతరామూ లేదు అందుకనే ఆమె వ్యంగ్యవాక్యాలకి నోరు మెదపలేక బాధపడుతూ ఊరుకున్నాడు అయితే, అదృష్టం బాగుండి అటు తరువాత అన్ని సమస్యలు, వాటంతటవే, విడిపోయినాయి తాను ఆఖరికి కుముదాన్ని పెళ్ళిచేసుకోగలిగాడు

కాని, ఆవేళ ఆమె అతన్ని పంపించివేసినపుడెంత పరితపించాడో ఈ రోజు అంతే బాధపడుతున్నాడు అప్పుడేమని తనకు తానే ఓదార్చుకున్నాడో, ఇప్పుడూ అదేమాట అనుకుంటున్నాడు ఈ రోజు గడిస్తే'

అబ్బ! తల పగిలిపోతోంది, ఒక కప్ కాఫీ తాగితే! హాయిగా కాఫీత్రాగి, సిగరెట్ కాలిస్తే! అన్ని బాధలకీ అతనికి తెలిసినమందు అదిఒక్కటే చేతిలో పేపరు బల్లమీద పారేసి జేబులో సిగరెట్టు పెట్టె తడుముకుంటూ లోపలికి వెళ్ళాడు, మండువాగదిలో లక్ష్మి కుర్చీని చమవుకుంటోంది చుట్టూ పుస్తకాలు పడివున్నాయి నిద్ర లేక కళ్లు ఎర్రబడినట్లున్నాయి పుస్తకంచూసి, నోటు బుక్కులో ఏమిటో రాసుకుంటోంది

"లక్ష్మి! ఒకకప్ కాఫీ చేసి పెడతావా" అని అడుగుతూ ఎదురుగా వెళ్ళి గడపమీద కూర్చున్నాడు

"బాబోయ్! ఇప్పుడు నావల్లగాదు, నాకు మధ్యాహ్నం పరీక్షవుంది తెలుసా!" అంది, మళ్ళీ జాలిపడి 'వెళ్ళి అమ్మనడుగు' అన్నది

"మధ్యాహ్నం పరీక్షయితే, ఇప్పుడు కాఫీ చెయ్యటానికేం?" అన్నాడు వెటకారంగా

"సరేలే! చమవుకోఖ్కర్లేదాయేం! ఇవ్వాళేగా! ఈ ఒక్కరోజు గడిచిపోతే రేపటినుంచి ఏబాధాలేదు . పరీక్షముందర యెల్లావుంటుందో ఏమన్నా తెలుసానీకు? సరిగ్గా నూటఆరు డిగ్రీల జ్వరం వచ్చినట్లుంటుంది" అన్నది బడాయిగా.

కృష్ణారావు నవ్వుకున్నాడు. తనకేం తెలుసు! పరీక్ష అంటే ఏమిటో తెలియకుండానే ఎమ్ ఏ బి ఎల్. ప్యాసైనాడుగదూ!

లక్ష్మి మళ్ళీ అన్నది "అన్నయ్యా' ఈ లెక్క కొంచం చేసిపెడతావా? ఎంత తంటాలు పడ్డా రావటంలేదు "

"అమ్మయ్యో' నేను లెక్కలు వదిలిపెట్టి చాలారోజులైంది, నన్ను చంపకు" అన్నాడు లక్ష్మి నవ్వుతో, తన పుస్తకాల్లో మునిగిపోయింది అతను సిగరెట్ ముట్టిద్దామా, వద్దా, అని ఆలోచిస్తో అట్లాగే కూర్చుండిపోయాడు

ఉన్నట్టుండి, పక్కింటినుంచి సంగీతం వినిపించింది "సస రిరి గగ మమ " హార్మోనియమ్ మ్రోగుతోంది లక్ష్మికి వెర్రెత్తినట్లయింది

"అబ్బబ్బా! ఈ అమ్మాయి సరిగా రోజూ నేను చదువుకునే టప్పుడే మొదలెడుతుంది " అని విసుక్కున్నది

"సరేలే, బాగానేవుంది. పాపం! ఆ అమ్మాయి నేర్చుకుంటోంది" అన్నాడు అతను నవ్వుతో

"ఈ రోజు గడిస్తే"

"ఊ ఇవ్వాళ ఒక్కరోజు ఊరుకోగూడదూ! అయినా ఆ అమ్మాయికి సంగీతం వస్తుందన్న ఆశ నాకేమీ లేదు" అన్నది కటువుగా

"సరే! నీవు పరీక్ష ప్యాసు అవుతావన్న ఆశగూడ ఆ ఆ అమ్మాయి కేమీ లేదేమో!" అన్నాడు అతను కొంటెగా

లక్ష్మి చురచుర చూసింది అతను నవ్వు కుంటూ, వంటింటివేపు వెళ్ళాడు

'అమ్మా!'

తల్లి పోపులపెట్టెలో దేనికోసమో తడుము కుంటున్నది వంటిఇల్లంతా చిందరవందరగా, అరణ్యంలా వుంది అమ్మ ముఖం అలసిపోయి వాడినట్లున్నది మండని పొయిలోనుంచి పొగ గది అంతా వ్యాపిస్తున్నది అతనిని చూడగానే ఆవిడ కంగారుపడుతో అన్నది "అప్పుడే టైమయిందా ఏంటా నాయనా!"

"అబ్బే లేదమ్మా!"

జిగ్‌సా పజిల్ లావున్న ఆ వంటిల్లు, అలసిపోయిన ఆమె ముఖము చూడగానే "నాకో కప్ కాఫీ కావాలి చేసిపెట్టు"మని అడగటానికి అతనికి నోరు రాలేదు అమ్మకేసి జాలిగా చూస్తూ వుండిపోయాడు

"రామాయమ్మ రాలేదా అమ్మా?" అన్నాడు

"లేదురా వాళ్ళబ్బాయికింకా జ్వరం తగ్గలేదట రేపు వస్తానన్నది" అని పోపు వేయిస్తూ చెప్పింది తల్లి

"అయిపోయింది, ఇంకో అయిదు నిమిషాల్లో వడ్డిస్తాను" అని మళ్ళీ అన్నది

కృష్ణారావుకి తల్లిమీద అపరిమితమైన ప్రేమ, జాలి ముంచుకొచ్చినాయి పాపం, ఈ సంసార భారం నెత్తిన వేసుకుని ఎన్నాళ్ళనుంచి ఎంత కష్టపడుతున్నది అయినా ఆమెకు తాను ఏవిధంగాను సహాయం చేయలేకపోతున్నాడు ఏవిధంగాను ఆమెశ్రమ దూరం చేయలేడు నిస్సహాయంగా తల్లికేసి చూశాడు తల్లి కొడుకు భావం గ్రహించింది సముదాయిస్తున్నట్లన్నది

"ఇవ్వాళ ఒక్కరోజే గదరా! ఈ ఒక్కపూటా గడిస్తే రేపు రామాయమ్మ తప్పకుండా వస్తుంది"

కృష్ణారావు ఏం మాట్లాడలేదు మెల్లిగా అడుగులు వేస్తూ అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

పదిగంటలకి భోంచేసి, ఆఫీసుకి వెళ్ళాడు మనస్సు ఇంకా కలతపడుతూనేవుంది కుముదం ఇంత పట్టుదలగల మనిషని అనుకోలేదు!

బల్లదగ్గర కూర్చుని, పరధ్యాన్నంగా, ఆ రోజు వచ్చిన ఉత్తరాలు చూడడం మొదలెట్టాడు

ఇంతలో, విశ్వపతివచ్చాడు గబగబ మోపెడు కాగితాలకటలు తీసి విసురుగా బల్లమీద పారేసి అతనిప్రక్కనే కుర్చీలో చతికిలపడ్డాడు ఆ వాలకంచూసి కృష్ణారావుకి నవ్వువచ్చింది

"ఏమిటీ అంత ఆయాస పడుతున్నావ్?" అని ప్రశ్నించాడు

విశ్వపతి విసుక్కుంటూ జవాబు చెప్పాడు

"ఏ ముందీ! మేనేజరుగారు సాయంకాలంబండిలో బెంగుళూరు వెళుతున్నారు ఈ కాగితాలన్నీ ఇవ్వాళే సరిచూసి ఆయనచేత సంతకం పెట్టించుకోవాలి!" అన్నాడు

"ఓహో! అదా!" అన్నాడు కృష్ణారావు

ఒక్కనిమిషం ఊరుకుని మళ్ళీ అన్నాడు విశ్వపతి "పోనిద్దూ, ఇవ్వాళ కాస్త పడితే, ఆయనెల్లాగు ఊరికెడుతున్నాడుగదా! ఇంకా పదిహేను రోజులుదాకారాడు హాయిగా నిద్రపోవచ్చు ఈ రోజు కాస్తా గడిస్తే" అంటూ, తన్ను తాను ఓదార్చుకున్నాడు

'అయితే, ఎందుకూ ఇప్పుడు మేనేజరు బెంగుళూరు వెళ్ళడం?' అని, కుతూహలం లేకపోయినా, ఏదో అడగాలని అడిగాడు కృష్ణారావు

"ఎందుకేమిటోయ్! ఆయనకేం—సరదాగా తిరిగొస్తాడు. శృంగార పురుషుడు" అన్నాడు విశ్వపతి వ్యంగ్యంగా.

మేనేజరు ప్రస్తావన వచ్చినప్పుడల్లా వ్యంగ్యంగా మాట్లాడడం ఆఫీసులో అందరికీ అలవాటే ఆయన చరిత్ర అంత మంచిదిగాదని అనుకోడంలో అందరికీ ఒక విధమైన తృప్తి ఒకవేళ ఆయనక్రింద పనిచెయవలసి వచ్చిన ఖర్మానికిది ఒక విధమైన ప్రతీకారమేమో!

"ఈ రోజు గడిస్తే"

"నెహ్రూ వస్తాడుటగా— ఎల్లుండి!"

"ఊ! వస్తాడు కాబోలు". ఇప్పుడాసంగతి ఎవరికి పట్టింది కాని, ప్రకాశరావు మాత్రం విడిచిపెట్టలేదు అదే ధోరణిలో రాజకీయాలు మాట్లాడుతూ, తన అభిప్రాయాలు చెబుతూ గడిపేశాడు ఆఖరికి రైలు కదలబోతుండగా తనే తప్పించుకుని ఎల్లాగో కుముదం పెట్టి దగ్గరికి చేరుకున్నాడు. అంతకు ముందే కొన్న మల్లిదండ ఒకటి ఆమె చేతికిచ్చాడు ఆమె పువ్వులు అందుకొని బల్లమీద పెట్టేసింది వాటికేసి చూడలేదు రైలు కదిలిపోయింది.

అంతే! అదే బాధ. ఆమె తనమీద నిష్ఠూరం మోపి, మౌనంగా వెళ్ళిపోబట్టి తనకి హృదయంలో ఏదో శూలం గ్రుచ్చుకొన్నట్లు ఇంతబాధ! మామూలుగా నవ్వుతూ, కబుర్లు చెప్పుతూ వీడ్కొని వుంటే ఇంత బెంగ వుండేది కాదు కాని ఏంజేస్తాడు! ఆమె స్వభావమే అంత ఈ కాస్సేపూ గడిచిపోతే ఇంక ఇంత బాధ వుండదు, రేపు ఆమె మనస్సు మారవచ్చు ఆమె ఉత్తరం వ్రాయవచ్చును కాని ఇవ్వాళ, ఈ కాస్సేపు, ఈ బాధ ఓర్చుకొనడం ఎట్లా?

ఆశ్చర్యం! ఆరేళ్ళక్రిందట ఇట్లాగే అసలు మళ్లీ కలుసుకుంటామన్న ఆశకూడా లేకుండా, విడిపోతున్నప్పుడుకూడా, ఆమె ఇదేవిధంగా ముక్తసరి మాటలతో మౌనంగా అతన్ని పంపించివేసింది

"మీ నాన్న కట్నంలేని పెళ్ళికి ఒప్పుకోరుగా?" అన్నది అంతే!

ఆ ఎత్తిపొడుపుతో మళ్లీ పల్లెత్తుమాట అనకుండా సాగిపోయింది. నిజమే! అప్పట్లో తండ్రికి ఎదురు తిరగగలుగుతాననే ధైర్యం అతనికి సుతరామూ లేదు అందుకనే ఆమె వ్యంగ్యవాక్యాలకి నోరు మెదపలేక బాధపడుతూ ఊరుకున్నాడు అయితే, అదృష్టం బాగుండి అటు తరువాత అన్ని సమస్యలు, వాటంతటవే, విడిపోయినాయి తాను ఆఖరికి కుముదాన్ని పెళ్ళిచేసుకోగలిగాడు

కాని, ఆవేళ ఆమె అతన్ని పంపించివేసినపుడెంత పరితపించాడో ఈ రోజు అంతే బాధపడుతున్నాడు అప్పుడేమని తనకు తానే ఓదార్చుకున్నాడో, ఇప్పుడూ అదేమాట అనుకుంటున్నాడు ఈ రోజు గడిస్తే!

అబ్బ! తల పగిలిపోతోంది, ఒక కప్ కాఫీ తాగితే! హాయిగా కాఫీత్రాగి, సిగరెట్ కాలిస్తే! అన్ని బాధలకీ అతనికి తెలిసినమందు అదిఒక్కటే చేతిలో పేపరు బల్లమీద పారేసి జేబులో సిగరెట్టు పెట్టె తడుముకుంటూ లోపలికి వెళ్ళాడు, మండువాగదిలో లక్ష్మి కూర్చుని చదువుకుంటోంది చుట్టూ పుస్తకాలు పడివున్నాయి. నిద్ర లేక కళ్లు ఎర్రబడినట్లున్నాయి పుస్తకంచూసి, నోటుబుక్కులో ఏమిటో రాసుకుంటోంది

"లక్ష్మీ! ఒకకప్ కాఫీ చేసి పెడతావా?" అని అడుగుతూ ఎదురుగా వెళ్ళి గడపమీద కూర్చున్నాడు

"బాబోయ్! ఇప్పుడు నావల్లగాదు, నాకు మధ్యాహ్నం పరీక్షవుంది తెలుసా!" అంది, మళ్ళీ జాలిపడి 'వెళ్ళి అమ్మనడుగు' అన్నది

"మధ్యాహ్నం పరీక్షయితే, ఇప్పుడు కాఫీ చెయ్యటానికేం?" అన్నాడు వెటకారంగా

"సరేలే! చదువుకోఖ్ఖర్లేదాయేం! ఇవ్వాళేగా! ఈ ఒక్కరోజు గడిచిపోతే రేపటినుంచి ఏబాధాలేదు. పరీక్షముందర యెల్లావుంటుందో ఏమన్నా తెలుసానీకు? సరిగ్గా నూటఆరు డిగ్రీల జ్వరం వచ్చినట్లుంటుంది" అన్నది బడాయిగా

కృష్ణారావు నవ్వుకున్నాడు తనకేం తెలుసు! పరీక్ష అంటే ఏమిటో తెలియకుండానే ఎమ్ ఏ బి ఎల్. ప్యాసైనాడుగదూ!

లక్ష్మి మళ్ళీ అన్నది "అన్నయ్యా! ఈ లెక్క కొంచం చేసిపెడతావా? ఎంత తంటాలు పడ్డా రావటంలేదు"

"అమ్మయ్యో! నేను లెక్కలు వదిలిపెట్టి చాలారోజులైంది, నన్ను చంపకు" అన్నాడు లక్ష్మి నవ్వుతో, తన పుస్తకాల్లో మునిగిపోయింది. అతను సిగరెట్ ముట్టిద్దామా, వద్దా, అని ఆలోచిస్తో అట్లాగే కూర్చుండిపోయాడు

ఉన్నట్టుండి, ప్రక్కఇంటినుంచి సంగీతం వినిపించింది "సస రిరి గగ మమ " హార్మోనియమ్ మ్రోగుతోంది లక్ష్మికి వెర్రెత్తినట్లయింది

"అబ్బిబ్బా! ఈ అమ్మాయి సరిగా రోజూ నేను చదువుకునే టప్పుడే మొదలెడుతుంది" అని విసుక్కున్నది

"సరేలే, బాగానేవుంది పాపం! ఆ అమ్మాయి నేర్చుకుంటోంది" అన్నాడు అతను నవ్వుతో

"ఊ ఇవ్వాళ ఒక్కరోజు ఊరుకోగూడదూ! అయినా ఆ అమ్మాయికి సంగీతం వస్తుందన్న ఆశ నాకేమీ లేదు" అన్నది కటువుగా

"సరే! నీవు పరీక్ష ప్యాసు అవుతావన్న ఆశగూడ ఆ ఆ అమ్మాయి కేమీ లేదేమో!" అన్నాడు అతను కొంటెగా

లక్ష్మి చురచుర చూసింది అతను నవ్వు కుంటూ, వంటిఇంటివేపు వెళ్ళాడు

'అమ్మా!'

తల్లి పోపులపెట్టెలో దేనికోసమో తడుము కుంటు న్నది వంటిఇల్లంతా చిందరవందరగా, అరణ్యంలా వుంది అమ్మ ముఖం అలసిపోయి వాడినట్లున్నది మండని పొయిలోనుంచి పొగ గది అంతా వ్యాపిస్తున్నది అతనిని చూడగానే ఆవిడ కంగారుపడుతో అన్నది "అప్పుడే టైమయిందా ఏంరా నాయనా!"

"అవ్వే లేదమ్మా!"

జిగ్‌సా పజిల్ లావున్న ఆ వంటిల్లు, అలసిపోయిన ఆమె ముఖము చూడగానే "నాకో కప్ కాఫీ కావాలి చేసిపెట్టు"మని అడగటానికి అతనికి నోరు రాలేదు అమ్మకేసి జాలిగా చూస్తూ వుండిపోయాడు

"రామాయమ్మ రాలేదా అమ్మా?" అన్నాడు

"లేదురా వాళ్ళబ్బాయికింకా జ్వరం తగ్గలేదుట రేపు వస్తానన్నది" అని పోపు వేయిస్తూ చెప్పింది తల్లి

"అయిపోయింది, ఇంకో అయిదు నిమిషాల్లో వడ్డిస్తాను" అని మళ్ళీ అన్నది

కృష్ణారావుకి తల్లిమీద అపరిమితమైన ప్రేమ, జాలి ముంచుకొచ్చినాయి పాపం, ఈ సంసార భారం నెత్తిన వేసుకుని ఎన్నాళ్ళనుంచి ఎంత కష్టపడుతున్నది అయినా ఆమెకు తాను ఏవిధంగాను సహాయం చేయలేకపోతు న్నాడు ఏవిధంగాను ఆమెశ్రమ యూరం చేయలేడు నిస్స హాయంగా తల్లికేసి చూశాడు తల్లి కొడుకు భావం గ్రహించింది సమదాయిస్తున్నట్లన్నది

"ఇవ్వాళ ఒక్కరోజే గదరా! ఈ ఒక్కపూటా గడిస్తే రేపు రామాయమ్మ తప్పకుండా వస్తుంది"

కృష్ణారావు ఏం మాట్లాడలేదు మెల్లిగా అడుగులు వేస్తూ అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

పదిగంటలకి భోంచేసి, ఆఫీసుకి వెళ్ళాడు మనస్సు ఇంకా కలతపడుతూనేవుంది కుముదం ఇంత పట్టుదలగల మనిషని అనుకోలేదు!

బల్లదగ్గర కూర్చుని, పరధ్యాన్నంగా, ఆ రోజు వచ్చిన ఉత్తరాలు చూడడం మొదలెట్టాడు

ఇంతలో, విశ్వపతివచ్చాడు గబగబ మోపెడు దాగి తాలకటలు తీసి విసురుగా బల్లమీద పారేసి అతనిప్రక్కనే కుర్చీలో చతికిలపడ్డాడు ఆ వాలకంచూసి కృష్ణారావుకి నవ్వువచ్చింది

"ఏమిటీ అంత ఆయాస పడుతున్నావ్?" అని ప్రశ్నించాడు

విశ్వపతి విసుక్కుంటూ జవాబు చెప్పాడు

"ఏ ముందీ! మేనేజరుగారు సాయంకాలంబండిలో బెంగుళూరు వెళుతున్నారు ఈ కాగితాలన్నీ ఇవ్వాళే సరిచూసి ఆయనచేత సంతకం పెట్టించుకోవాలి!" అన్నాడు

"ఓహో! అదా!" అన్నాడు కృష్ణారావు

ఒక్కనిమిషం ఊరుకుని మళ్ళీ అన్నాడు విశ్వపతి "పోనిద్దూ, ఇవ్వాళ కాస్త పడితే, ఆయనెట్లాగు ఊరికెడు తున్నాడుగదా! ఇంకా పదిహేను రోజులుదాకారాడు హాయిగా నిద్రపోవచ్చు ఈ రోజు కాస్తా గడిస్తే" అంటూ, తన్ను తాను ఓదార్చుకున్నాడు

'అయితే, ఎందుకూ ఇప్పుడు మేనేజరు బెంగుళూరు వెళ్ళడం?' అని, కుతూహలం లేకపోయినా, ఏదో అడగాలని అడిగాడు కృష్ణారావు

"ఎందుకేమిటోయ్! ఆయనకేం—సరదాగా తిరిగొస్తాడు. శృంగార పురుషుడు" అన్నాడు విశ్వపతి వ్యంగ్యంగా!

మేనేజరు ప్రస్తావన వచ్చినప్పుడల్లా వ్యంగ్యంగా మాట్లాడడం ఆఫీసులో అందరికీ అలవాటే ఆయన చరిత్ర అంత మంచిదిగాదని అనుకోడంలో అందరికీ ఒక విధమైన తృప్తి ఒకవేళ ఆయనక్రింద పనిచేయవలసి వచ్చిన ఖర్మానికిది ఒక విధమైన ప్రతీకారమేమో!

"ఈ రోజు గడిస్తే"

కృష్ణారావుకి మాత్రం ఇటువంటి సంభాషణ ఎప్పుడూ నచ్చదు అతను విశ్వపతి మాటలు విననట్లు ఊరుకున్నాడు ఆ కాగితాల కట్టలలో తనవంతు కాగితాలు తీసుకొని అందులో మునిగిపోయాడు

సాయంత్రం సముద్రపు ఒడ్డునించి సైకిలుమీద ఇంటి త్రోవ పట్టాడు పౌర్ణమి కావటంచేతనేమో, ఎగసి ఎగసి పడే అలల హోరు భయంకరంగా ఎంత దూరానికో వినిపిస్తున్నది గాలి జోరుగా వీస్తున్నది సైకిలు వంకర్లు తిరుగుతోందిగాని, ఆ చల్లగాలికి అతని హృదయం కొంత చల్లబడ్డది

ఇంటికివచ్చి, గేటు తీసి సైకిలు లోపల పెడుతోంటే, అనంతాచార్యులు గారెదురుపడ్డారు—మందుల సంచితోసహా. కృష్ణారావు కొంచం ఆగి అన్నాడు

"ఏమండీ, ఎట్లావుంది తాతయ్యకి?"

అనంతాచార్యులుగారు, గంభీరంగా ఏదో ఆలోచిస్తూ, అన్నారు "ఇవాళ మాత్రం కొంచం బలహీనంగా ఉన్నారు మందు ఇచ్చాను ఇవ్వాళ కాస్తా గడిస్తే ఇంకేం ఫరవాలేదు అయినా కాస్త, జాగ్రత్తగావుండండి రేపు మళ్ళీ వచ్చి చూస్తాను"— అంటూ సంచీ ఊగించుకుంటూ సంతృప్తితో వెళ్ళిపోయాడు

కృష్ణారావు ఏమీ కంగారు పడలేదు ఇది మామూలే అనంతాచార్యులు 'ఇవ్వాళ జాగ్రత్తగా వుండండి ఇవ్వాళ కాస్తా గడిస్తే—' అంటూనే మూడేళ్ళనుంచి జరుపుకు వస్తున్నాడు అయినా, సైకిలు లోపల పెడుతూనే తాతగారిదగ్గరకు వెళ్లాడు

"ఏం తాతయ్యా! ఎట్లావుంది?"

"ఏదో వుంది. ఎట్లావుందేమిటి?" అంటూ తాతయ్య నిస్సారంగా జవాబు చెప్పాడు కృష్ణారావు అక్కడే మంచందగ్గర కూర్చున్నాడు ఏవో కబుర్లుచెపుతూ కాస్సేపటికి తాతయ్య అన్నాడు

'మనుమరాలు ఊరికి వెళ్ళిల్లినందే? ఇంట్లో ఏమీ సందడిలేదు!'

కృష్ణారావుకి మళ్ళీ ఒక్కసారి బెంగముంచుకొచ్చింది ఇల్లంతా బావురు మన్నట్లు తోచింది తాతగారి ప్రశ్నకు సమాధానంగా "ఆఁ" అంటూ అక్కడినుంచి లేచి వెళ్ళిపోయాడు

స్నానంచేసి డాబామీదకు వెళ్ళాడు. అప్పుడే ప్రొద్దు వాలుతోంది. పడమటివేపు కిందగడ్డలాంటి సూర్యబింబం మబ్బుల్లోనుంచి సగం మాత్రమే కనిపిస్తోంది ఆకాశమంతా 'ఈరోజు అయిపోతోంద'ని ఎఱ్ఱని సిరాతో వ్రాసినట్లుంది. నిలువుగా ఎదిగిన కొబ్బరిచెట్లమీద ఎర్రని కాంతి మిలమిల మెరుస్తున్నది ప్రశాంతమైన ఆ సంధ్య మనస్సుకేదో హాయిని చేకూరుస్తున్నది

ఆశ్చర్యం! ఎంతమంది ఈ రోజు గడిచిపోవాలని కనిపెట్టుకు కూర్చున్నారు; పొద్దుటినుంచి ఎంతమంది నోటినుంచి అదేమాట విన్నాడో! పరీక్ష వ్రాయలేక లక్ష్మి, పనిచేసుకోలేక అమ్మ,— అందరికీ ఒక్కటే ఆలోచన వెర్రిగాని, ఈరోజు గడిచిపోతే, ఇంకోరోజు రాదూ? ఈ పరీక్ష అయిపోతే ఇంకొక పరీక్ష రాదుగాబోలు! అతనికి నవ్వొచ్చింది

కుముదం వెళ్ళిపోయిన బెంగ అప్పటి కతనికి కొంచం అలవాటయింది ప్రొద్దున్న సూది మొనలాగ్రుచ్చుకొని వేధించిన బాధ అప్పుడు బండబారి మనస్సుకొక విధమైన నిర్వికారత కలిగించింది

చూస్తూ ఉండగానే, ప్రొద్దువాలి, చీకటిపడి, వెన్నెల వచ్చింది వెన్నెట్లో ఆకాశాన తెల్లని మబ్బులు దూదిపింజెల్లా అటూ ఇటూ కదలుతూ, ఒకదానినొకటి హత్తుకొంటున్నాయి ఇందాకటి సంధ్య బాగున్నదో, ఇప్పటివెన్నెలే బాగున్నదో. కృష్ణారావు నిర్ణయించుకోలేక పోయాడు కాని, ఈ రాత్రి గడచి పోతుంది చూస్తూవుండగానే తెల్లవారిపోతుంది మళ్ళీ ఉదయిస్తోన్న సూర్యుడు ఎదురౌతాడు

అతనికి విచారమేసింది అమ్మో! ఇంత అందమైన ఈరోజు గడచిపోతుందా!!

క్రింద నుంచి తల్లికేకేసింది "నాయనా! టెలిగ్రాం వచ్చింది!"

గబగబ క్రిందకు వెళ్ళి, టెలిగ్రాం విప్పి చూసుకున్నాడు "ఏంలేదమ్మా మీ కోడలు సుఖంగా చేరిందట అంతే'' అని ఆతృతగా ఎదురు చూస్తున్న తల్లితోచెప్పి, మళ్ళీ మేడపైకి వెళ్ళాడు

"ఈ రోజు గడిస్తే"

ఇప్పటికి అతని హృదయం నిర్మలమైన సరస్సువలె ఉప్పొంగింది కుముదం టెలిగ్రాంలో మూడు ముక్కలే ఉన్నాయి

'కులాసాగా చేరాను — ఉత్తరం వ్రాస్తారా?"

—అంతే! కాని అప్పుడామె ఆరు పేజీలు వ్రాసినా అతనికంత కంటె ఎక్కువ ఆనందం కలిగి వుండేదికాదు అతనికా క్షణంలో ఆమె మీద ప్రేమ కట్టలు త్రెంచుకొని పొంగి వచ్చింది సంతోషంతో కన్నులు మూత పడ్డాయి అల్లాగే నిద్రపోయాడు

ఆ నిద్రలో, ఆనందంలో, ఆ రోజు గడచిపోయింది

—★—

శ్రీ త్యాగగురుస్తుతి కీర్తనలు

• శ్రీమతి కె. యం. సౌందర్యవల్లి •

0 2 రాగం - శంకరాభరణం - ఆదితాళం

ఆరో॥ స రి గ మ ప ద ని స — అవ॥ స ని ద ప మ గ రి స

ప॥ గురుపదస్మరణమే జీవనము
దురితములడప సుసాధనము మనసా ॥గురు॥

అ॥ప॥ నిరతము నామ సుధారసమాను ఘనుడై
వరముని నారద వాత్సల్య పాత్రుడౌ ॥గురు॥

చ॥ సీతాపతి చరణసేవా దురంధరుని
పూతాత్మ నయగుణ పుణ్యచారిత్రుని
పాకదూరుని పండితపామర
వ్రాతము బ్రోవగవచ్చిన శ్రీత్యాగ ॥గురు॥

	1—4	O—2	O—2
ప॥	, గ పా మ గా గ రి మ గ రి స సా	, ని సా ద నీ	సా , , రీ
	గు రు ప ద స్మ ర ణ మే	జీ వ న	ము
	, గ పా మ గా రీ గ మ గా రీ సా సా	, ని సా ద నీ	సా , , ,
	గు రు ప ద స్మ ర ణ మే	జీ వ న	ము
	, స రీ గ మా పా పా దా నీ	సా , స ని ద ప	ప ప మ గ సా సా
	దు రి త ము ల డ ప సు	సా ధ న ,	ము మ న సా
	రి గ గ పా మ గా రీ గ మ గా రి స సా	, ని సా ద నీ	సా , , ,
	గు రు ప ద స్మ ర ణ మే	జీ వ న ,	ము , , , ।
	, స రీ గ మా పా పా ద ని సా	మ మ గ రి స ని ద రి	స ని ద ప మ గ రి స
	దు రి త ము ల డ ప సు	సా ధ . న	ము మ న స
	రి గ॥ (గపామగా) ॥గురుపద॥		